జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, జులై 21, 2026 

### ఇసుక మాఫియా గుండాగిరిపై

# భగ్గుమన్న జర్నలిస్టులు

**-జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాల్సిందే!**

**-అఖిలపక్షం అండతో మిన్నంటిన నిరసన**



**కృష్ణా జులై 20 (ప్రజా జ్యోతి)**

కలంపై కక్షగట్టి.. వార్త రాసినందుకు గుండాలతో దాడి చేయిస్తారా? అంటూ ఇసుక మాఫియా దౌర్జన్యాలపై జర్నలిస్టు లోకం, అఖిలపక్ష నేతలు నిప్పులు చెరిగారు. విధి నిర్వహణలో ఉన్న నమస్తే తెలంగాణ రిపోర్టర్ రాము, కెమెరామెన్ తాహెర్‌లపై దారుణంగా భౌతిక దాడులకు పాల్పడిన నిందితులపై హత్యాయత్నం సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం టైరోడ్ జంక్షన్ వద్ద చేపట్టిన ధర్నా ఉద్రిక్తంగా, విజయవంతంగా ముగిసింది.

**కర్ణాటక రౌడీల పెత్తనమేంటి?**

**- మాజీ ఎమ్మెల్యే చిట్టెం తీవ్ర ఆగ్రహం.**

ధర్నాలో ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలిపిన మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఇసుక మాఫియా దౌర్జన్యాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ?కర్ణాటక నుంచి రౌడీలను, గుండాలను తెప్పించి స్థానిక జర్నలిస్టులపై దాడులు చేయిస్తారా? తెలంగాణ నేలపై కర్ణాటక రౌడీల పెత్తనాన్ని సహించేది

## వైభవంగా పూరి జగన్నాథ్ రథ యాత్ర

**వందలాదిగా తరలిన భక్తులు**

**ఆకట్టుకున్న కోలాట...భజనలు...**



### ప్రజావాణి ఫిర్యాదులను చట్టప్రకారం

# పరిష్కరించాలి

**-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్**



**నాగర్ కర్నూల్ : 20 జులై - ప్రజా జ్యోతి**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫిర్యాదు దారుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించినట్లు ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తెలిపారు.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల

### అర్హులైన ప్రతి ఓటరు వివరాలు

# నమోదు కావాలి

**-ఆగస్టు 3 లోగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలి**

**-ప్రతి ఓటరుకు ఎస్.ఐ.ఆర్ పై అవగాహన కల్పించాలి**

**-జిల్లా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్**



**నాగర్ కర్నూల్ : జులై 20 (ప్రజా జ్యోతి)**

అర్హులైన ప్రతి ఓటరు వివరాలు తప్పనిసరిగా నమోదు చేసి ఆగస్టు 3 లోగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూల్ నియోజకవర్గ బిజినపల్లి మండలంలోని వట్టెం గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డిజిటలైజేషన్ ప్రక్రియను కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని పరిశీలించి విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## ఇసుక మాఫియా గుండాగిరిపై

# భగ్గుమన్న జర్నలిస్టులు

లేదు. జర్నలిస్టుల జోలికి వస్తే ఖబర్దార్! శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైంది.
– చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే.
కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఆనంద్ మాట్లాడుతూ.. సమాజానికి అద్దం పట్టే జర్నలిస్టులకు రక్షణ లేకపోవడం విచారకరమని, నిందితులను తక్షణమే అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

?రంగంలోకి దిగిన సీఐ.. హామీతో సద్దుమనిగిన ఉద్రిక్తత
?దాడి చేసిన వారిపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసేవరకు ధర్నా వేదికను వీడేది లేదని జర్నలిస్టులు, అఖిలపక్ష నేతలు భీష్మించుకూర్చోవడంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న సీఐ రామ్ లాల్ ధర్నా స్థలానికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు.
?బాధ్యులపై 307 సెక్షన్ కింద కఠిన కేసు నమోదు చేస్తామని సీఐ స్పష్టమైన హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు నిరసనను విరమించారు. ప్రజాస్వామ్య రక్షణలో జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు ముక్తకంఠంతో చాటి చెప్పారు.కార్యక్రమంలోజర్నలిస్ట్ సంఘాల నాయకులు శివశంకర్, నవీన్ కుమార్, నారాయణ, సిపిఎం నేతలు పుంజనూరు ఆంజనేయులు, భరత్ కుమార్, బీఆర్ఎస్ నేతలు నరసింహులు గౌడ్, మాజీ సర్పంచ్ శివప్ప, శివరాజ్ పాటిల్, బిజెపి నేతలు అమర్ దీక్షిత్, మండల అధ్యక్షుడు నల్లే నరసప్ప, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

# పార్టీ శ్రేణులు... సర్ పై ప్రత్యేక దృష్టి సారించాలి





### – మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్

నాగర్ కర్నూల్ జులై 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమని.. సర్ లో భాగంగా బి ఆర్ ఎస్ శ్రేణులు... ప్రజలు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ స్పష్టం చేశారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని వివిధ కాలనీలో పార్టీ శ్రేణు లతో కలిసి,స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై ప్రత్యేక దృష్టి సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్లో భాగంగా ఎవరు గందరగోళాగోళానికి లోను అవ్వద్దని ఆయన వ్యాఖ్యానించారు. అదే మాదిరిగా సర్ ఫామ్ లో ఎడమవైపు 2002లో ఓటర్ ఐడి ఉన్నవారు అక్కడ ఫామ్ ఫీల్ చేయాలని.. అదే మాదిరిగా కొత్తవాళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియను కుడి భాగంలో ఫామ్ నమోదు చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే మాదిరిగా గతంలో 2002లో చేసిన ప్రక్రియ మళ్ళీ 2026 చేస్తున్నారని తద్వారా ఈ అవకాశాన్ని జారా విడుచుకోకుండా... ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు కార్యక్రమానికి తమ బాధ్యతగా ఫామ్ నమోదు చేసి బిఎల్ఓలోకి ఇవ్వాలని ఆయన ప్రజలకు కోరారు. అదేవిధంగా పార్టీ శ్రేణులకు కూడా పట్టణ కేంద్రంలోని అన్ని వార్డులలో ఏ ఒక్కరి ఓటు పోకుండా జాగ్రత్త వహించి, ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ సూచించారు . ఆయన వెంట మాజీ కౌన్సిలర్ రమేష్ రావు, అంతటి శివ, ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అన్వర్ చారి తదితరులు ఉన్నారు

## అర్హులైన ప్రతి ఓటరు వివరాలు

# నమోదు కావాలి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి ఓటరికి ఈ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించి ఆగస్టు 3 లోగా ఎన్యుమరేషన్ ఫారాలలు సమర్పించనివారి పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు కాకపోవచ్చనే విషయాన్ని ప్రతి ఓటరుకు తెలియజేయాలని,అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా నమోదు ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ,
అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు డిజిటలైజేషన్ ప్రక్రియలో తప్పక నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని,అదేవిధంగా,అనర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగకుండా చూడడంతో పాటుఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు (డూప్లికేట్ నమోదు) జరగకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని,ఓటర్ జాబితా పారదర్శకంగా రూపొందేలా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని,డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా,సమర్థవంతంగా పూర్తి చేసి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ ఆర్డీవో అర్చన,బిజినపల్లి తహసీల్దార్ మునీరుద్దీన్,ఎంపీడీవో,బీఎల్‌వోలు, డిజిటలైజేషన్ నిర్వహిస్తున్న అధికారులున్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులను చట్టప్రకారం

# పరిష్కరించాలి

నుండి వచ్చిన 10 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 5,తగు న్యాయం సంబంధించిన అర్జీలు 03, భార్య భర్తల గొడవలు 02,స్వీకరించి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

### –జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్ : 20 జులై (ప్రజా జ్యోతి)
కరాటేలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన విద్యార్థులను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్ సోమవారం జిల్లా కార్యాలయంలో అభినందించారు.?హైదరాబాద్‌లో నిర్వహించిన కరాటే ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 1,212 మంది క్రీడాకారులు పాల్గొని ఈ అరుదైన గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పారు. ఈ ప్రదర్శనలో నాగర్ కర్నూల్ జిల్లా లింగాలప్రాంతానికి చెందిన ముఖేష్ టీమ్ విద్యార్థులు భాగస్వాములై ప్రతిభ చాటడం గర్వకారణమనికొనియాడారు.?ఈ సందర్భంగ ఎస్పీ మాట్లాడుతూ ఆత్మరక్షణతో పాటు శారీరక,మానసిక దారాఢ్యనికి కరాటే చాలా ఉపయోగపడుతుందని ?విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ ఉన్నత శిఖరాలనుఅధిరోహించి జిల్లాకు,కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలోగిన్నిస్ రికార్డ్ సాధించిన విద్యార్థులు,మాస్టర్‌ముఖేష్,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




# మిషన్ భగీరత

# ప్రధాన పైప్ లికేజి

**-నామమాత్రంగా మరమ్మత్తులు**
**-పట్టించుకోని అధికారులు**
**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

నాగర్ కర్నూల్ : జులై 20 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి శివారులో ఉన్న మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ నిత్యం లీకేజీలకు గురవుతోంది.పైప్‌లైన్ పగిలిపోవడంతో వేల లీటర్ల తాగునీరు వృథాగా పోతుండటమే కాకుండా,సమీపంలోని మల్కాపూర్,పులిజాల గ్రామాలకు నీటిసరఫరా పూర్తిగా నిలిచిపోతోంది. దీంతో గ్రామ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవలే ఇదే ప్రాంతంలో పైప్‌లైన్ లీకేజీ ఏర్పడగా అధికారులు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించగా కొద్ది రోజులకే మళ్లీ అదే ప్రాంతంలో పైప్ పగిలిపోగా మరమ్మతుల నాణ్యతపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కాలిక మరమ్మతులతో కాలం గడుపుతున్నా
రని ప్రజలు ఆరోపిస్తున్నారు.పైప్ లైన్ తరచూ పగిలి పోవడం వల్ల తాగునీటి సరఫరా నిలిచిపోవ
డమే కాకుండా భారీగా నీరు వృథా అవుతోందని
ఒక వైపు వర్షాలు లేక నీటి కొరత తీవ్రంగా ఉన్న సమయంలో ఇలా విలువైన తాగునీరు వృథా కావడంపట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా అధికారులు పైప్‌లైన్‌ను స్పందించి పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ఉన్నప్పటికీ,గగ్గలపల్లి శివారులో తరచూ జరుగుతున్న పైప్ లైన్ లీకేజీతో లక్ష్యానికి అడ్డంకిగా మారుతున్నాయి.అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్‌ను పూర్తిస్థాయిలో మరమ్మతు చేసి మల్కాపూర్,పులిజాల గ్రామాలకు నిరంతరం తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం దారుణం

## నారాయణపేట లేబర్ కార్యాలయం ముందు ధర్నా .

**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, జీవో నెంబర్ 12ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజు నారాయణపేట లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడుతూ సంక్షేమం బోర్డులో ఉన్న నిధులు జీవో నెంబర్ 12 ద్వారా 346 కోట్లు నిధులను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అక్రమంగా బదులు చేశారని విమర్శించారు.2025 జూలై 24న ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పిన ప్రభుత్వం నేడు జూలై 24 వస్తే సంవత్సరం పూర్తవుతుందని ఈ సంవత్సరంలో ప్రవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను ఖర్చుపెట్టింది కేవలం 150 కోట్లు మాత్రమే 200 కోట్ల రూపాయలు మిగిల్చుకున్నారని విమర్శించారు .కార్మికులకు ఎలాంటి ఉపయోగము లేని హెల్త్ టెస్టులు నిర్వహిస్తున్నారని హెల్త్ టెస్టుల పేరుతోనో సిఎస్సి ఏజెన్సీ వారికి 700 కోట్ల రూపాయలు అక్రమంగా అప్పజెప్పారని మండిపడ్డారు .సంక్షేమం బోర్డులో ఉన్న నిధులన్నీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప ఇతరులకు కాదన్న సంగతి ప్రభుత్వం గుర్తుతెరగాలని హెచ్చరించారు .నారాయణపేట ఎ ఎల్.ఓ పరిధిలో 600కు పైగా ఫైలు పెండింగ్లో ఉన్నాయని ఐదు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఒక్క రూపాయి కూడా మంజూరు కావడం లేదని విమర్శించారు. చిన్నచిన్న కారణాలతో దరఖాస్తులు వెనక్కి పంపుతున్నారని కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు .

లేబర్ అధికారుల తీరు మారకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ అనంతరం వివిధ డిమండ్లతో కూడుకున్న వినతిపత్రం





కలెక్టరేట్ కు వెళ్లి అదనపు కలెక్టర్ శ్రీను గారికి అందజేసారు .

కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బొమ్మన్‌పాడ్ బలరామ్ నర్సింలు హనుమంతు సిపిఎం సోషల్ మీడియా కన్వీనర్ సోఫీ మజార్ హుస్సేన్ సిఐటియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన

## నారాయణపేట జిల్లా షి టీమ్ పోలీసులు

**ధన్వాడ జూలై 20(ప్రజా జ్యోతి)**

నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల సోమవారం ధన్వాడ గ్రానీూ బాలికల పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్ ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ డ్రగ్స్ గంజాయి ట్రాఫిక్ చట్టాలు సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు పోటీ పరీక్షల గురించి లీడర్షిప్ లక్షణాలు డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు కవిత చెనప్ప లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాగే తమకు తెలిసిన వాళ్ళు గా సొంతంగా ఉండి అమ్మాయిలను అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని వివరించారుగుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం స్నేహితులు హై-ఫై ఇవ్వడంబ్యాడ్ టచ్ ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా భయంగా అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం సెల్ ఫోన్ లో అశ్లీలంగా ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు

విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు




నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు

జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ కు పాల్పడితే వేధిస్తే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అలాగే విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు జ్యోతి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**మల్దకల్ జూలై 20(ప్రజా జ్యోతి):**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి కుటుంబం భాగస్వామి కావాలనే లక్ష్యంతో ఎల్కూర్ గ్రామంలో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పి.వినోద్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మొక్కలను పంపిణీ చేస్తూ,ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుభావతి,గంగన్న,పెద్ద మునెన్న,అంగన్‌వాడీ టీచర్,ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ,"ఒక్క ఇంటికి ఒక మొక్క-పచ్చని ఎల్కూర్ మన అందరి లక్ష్యం"అని పేర్కొన్నారు.



## నారాయణపేట మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లను 50 నుంచి 150కు పెంచాలి

**-మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి**

**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**



నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రస్తుతం కేవలం 50 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండటం జిల్లా విద్యార్థులకు తీవ్ర అన్యాయం అని మాజీ ఎమ్మెల్యే యస్. రాజేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 150 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, నారాయణపేట మెడికల్ కళాశాలలో మాత్రం 50 సీట్లకే పరిమితం చేయడం వల్ల జిల్లాకు చెందిన పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నారాయణపేట జిల్లా వెనుకబడిన ప్రాంతం కావడంతో ఇక్కడి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లను 50 నుంచి 150కు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు, జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## ఈనెల 22న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

**గద్వాల జూలై 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నిరుద్యోగ యువతకు గద్వాల,ఐజ, మహబూబ్‌నగర్,హైదరాబాద్‌లోని పలు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 22వ,తేదీ ఉదయం 11 గంటలకు ఐడీఓసీ ప్రాంగణంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు చెందిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువత,పదో తరగతి,ఇంటర్మీడియట్,ఏదైనా డిగ్రీ, బీటెక్ తదితర విద్యార్హతలు కలిగిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు అవసరమైన శిక్షణ అందించి వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాలో పుష్కళ్ అగ్రోటెక్ లిమిటెడ్,పీఎంకేకే,ఆర్‌సెటీ గద్వాల,జీడీఏ సెక్యూరిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని వివరించారు.జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాబ్ మేళాలో పాల్గొనాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి కోరారు.

# అకౌంట్ వివరాల లోపంతో నిలిచిన రూ.56 లక్షలు ఈ వారంలో రైతుల ఖాతాల్లో జమ

**గద్వాల జూలై 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన మొక్కజొన్నకు సంబంధించిన చెల్లింపుల్లో, కొంతమంది రైతుల బ్యాంకు ఖాతా వివరాల్లో పొరపాట్లు ఉండటంతో నిలిచిపోయిన రూ.56 లక్షలను ఈ వారంలో వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో 2025--26 యాసంగి సీజన్‌లో రైతులు పండించిన మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సహకారంతో ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 9,845 మంది రైతుల నుంచి 5,99,185 క్వింటాళ్ల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన సుమారు రూ.143 కోట్లను ఇప్పటికే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.అయితే,కొంతమంది రైతుల బ్యాంకు ఖాతా సంఖ్యల్లో పొరపాట్లు ఉండటంతో రూ.56 లక్షల చెల్లింపులు నిలిచిపోయాయని,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత వివరాలను సరిచేసి ఈ వారంలోనే ఆ మొత్తాన్ని ఆయా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమౌళి తెలిపారు.

# గ్రామ సమస్యలపై సిపిఎం ఆందోళన

## పది డిమాండ్లతో సర్పంచ్ కు వినతి పత్రం.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలోని నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం రోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో విస్తృతంగా పర్యటించి సమస్యలను పరిశీలించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కు 10 డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు నక్క ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎనిమిది నెలలు గడిచిన అమలకు నోచుకోలేదని ఆరోపించారు గ్రామంలోని పలు కాలనీలో ఇప్పటికీ అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అంబేద్కర్ భవనం ముందు మురుగునీరు నిలువ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ నిర్మాణం కోసం సీసీ రోడ్లను త్రవ్వి నెలలు గడిచిన పనులు పూర్తి చేయకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు గ్రామంలో అనేక వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు నీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతుందని దీంతో దోమలు పెరిగి అంటూ వ్యాధులు వ్యాపించే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టాలని చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన విధి స్తంభాలకు ఇప్పటికీ వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం పారిశు ద్ధ్య చర్యలు చేపట్టకపోవడం వల్ల సీజన్ వ్యాధులు అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు గ్రామంలో డ్రైనేజీ రోడ్లు తాగునీరు వీధి దీపాలు పారిశుధ్యం తదిత సమస్యలు అత్యవసరంగా పరిష్కరించి గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సిఎస్ వెంకటయ్య ఆంజనేయులు వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణ జెట్టి నవీన్ రఘు తదితరులు పాల్గొన్నారు





# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి:సీఐటీయూ డిమాండ్

**గద్వాల జూలై 20 (ప్రజా జ్యోతి):**

నీట్ పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధ చర్యలను నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పర్ నరసింహ,జిల్లా కార్యదర్శి వి.వి.నరసింహ డిమాండ్ చేశారు.పర్యావరణవేత్త సోనం వాంగ్చుక్ అరెస్టును నిరసిస్తూ సోమవారం గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు,యువత,మేధావులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు.లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై నిర్బంధ చర్యలు చేపట్టడం తగదని,పర్యావరణవేత్త సోనం వాంగ్చుక్‌ను విడుదల చేసి శాంతియుత ఆందోళనలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే,పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఉన్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివకుమార్,చిన్న, వెంకటేష్,నిజాం,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# ట్రాన్స్ ఫార్మర్ నుంచి కాపర్ వైర్ చోరీ

## లిఫ్ట్‌లో వరుస చోరీలు.. అధికారుల నిర్లక్ష్యంపై సీపీఎం ఆగ్రహం

**చిన్నంబావి,జూలై 20 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ సమీపంలోని చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కాపర్ వైర్ చోరీ చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.డి. జబ్బార్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం సీపీఎం బృందంతో కలిసి ఆయన ఘటనాస్థలాన్ని పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ.. సుమారు ఆరు వేల ఎకరాల సాగుకు ఆధారమైన చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వరుస చోరీలకు గురవుతున్నా సంబంధిత అధికారులు సమర్థవంతమైన భద్రతా చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో పలుమార్లు ఇలాంటి ఘటనలు జరిగినా పరిస్థితిలో మార్పు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోందని విమర్శించారు.ప్రాజెక్టు ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు 24 గంటల భద్రత కల్పించాలని, ప్రజాధనంతో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులను పరిరక్షించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడి నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం. ఆది, కుమార్, దర్గా స్వామి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





# బదిలీపై వెళ్తున్న లైవ్‌స్టాక్ అసిస్టెంట్ షేక్ లతీఫ్‌కు ఘన వీడ్కోలు



**గద్వాల జూలై 20 (ప్రజా జ్యోతి):**

రామాపురం పశు వైద్య ఉపకేంద్రంలో గత నాలుగేళ్లుగా లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ లతీఫ్ బదిలీపై నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం జూనూతల పశు వైద్య ఉపకేంద్రానికి వెళ్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం శాంతినగర్ పశు వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయనకు అధికారులు,సహోద్యోగులు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు.విధి నిర్వహణలో ఆయన అందించిన సేవలను కొనియాడుతూ,నూతన విధి నిర్వహణ స్థలంలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా.స్వరూపరాణి,వీఎల్‌వో వరప్రసాద్,ఎల్ఎస్ఏ శాంతి,ఓఎస్‌లు రవి, సుజాతమ్మ,వెంకటమ్మ,కృష్ణ,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజ్ పై నిరసన.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సిపిఎం డిమాండ్



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో సోమవారం రోజు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు జాతీయ స్థాయిలో జరిగిన పేపర్ లీకేజీ ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకేజీల వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని వీడి పారదర్శక చర్యలను చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, నక్క ఈశ్వర్, గ్రామ నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణ నక్క ఆంజనేయులు నవీన్ శరత్ శ్రీను రఘు మదిలేటి తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజులు సమగ్ర శిక్షణ ప్రారంభం.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**



మండల కేంద్రంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సమగ్ర వృత్యాంతర శిక్షణ మొదటి రోజు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ నరసింహ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణలో ఉపాధ్యాయులు ప్రభావంతమైన తరగతి గది కార్యకలాపాల ద్వారా గుణాత్మక విద్యను ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలుపరచాలి. ఇందులో భాగంగా సోమవారం రోజు తెలుగు సబ్జెక్టుకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఫ్లన్ (ఫౌండేషనల్ లైట్రేసీ నూమట?రేసీ) పునాది అక్షరాస్యత నీ ప్రతి పాఠశాలలో తప్పకుండా ఖచ్చితంగా అమలుపరిచి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడంలో తెలుగు ఆంగ్లంలో చదవడం రాయడం మరియు గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయు విధంగా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను తయారు చేయాలని వారు అన్నారు. ఈ శిక్షణ నిర్వాహకులుగా స్వామి, సంతోష్ కుమార్, రంజిత్ కుమార్, సురేష్ రాఘవ వ్యవహరిస్తున్నారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిఆర్పి వెంకటేష్ తదితరు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన నర్వ గ్రామస్తులు

## నర్వ పెద్ద చెరువులో అక్రమంగా నిర్మిస్తున్న చేపల చెరువులను తొలగించాలి






**నర్వ జులై 20 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని నర్వ మండల కేంద్రం తో పాటు ఉండే కోడు యాంకి గ్రామాల ప్రజలు సోమవారం ఉదయం నర్వ మండల కేంద్రము నుండి దాదాపు 300 మంది నర్వ అంబేద్కర్ చౌరస్తా నుండి, ప్రత్యేక బస్సులలో బయలుదేరి 11 గంటలకు కలెక్టరేటిన ముట్టడించారు, జనాన్ని లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుపడ్డారు, గేటు బయట నుంచి నినాదాలు చేయగా ఎట్టకేలకు లోపలికి అనుమతించారు, ఈ సందర్భంగా మండల రైతులు మాట్లాడుతూ నర్వకు గుండెకాయ లాంటి పెద్ద చెరువు లో ఎలాంటి నిర్మాణాల అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న చేపల చెరువులను వెంటనే తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు, అనంతరం నర్వ రైతులు మీడియాతో మాట్లాడుతూ నర్వ మండల పెద్ద చెరువు బఫర్ జోన్ లోని సర్వే నంబర్ 107,108 లలో 30 ఎకరాలను కొందరు కొనుగోలు చేసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు అంతర్భాగంలో 10, 12 ఎకరాల విశాలమైన చేపల చెరువులను నిర్మించడం ఆ గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టాన్ని చేకూరిస్తుంది అనే ఉద్దేశంతో రెండు మూడు రోజుల నుండి జరుగుతున్న పనులను అడ్డుకొని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు, ఈ చేపల చెరువుల వలన చెరువు నీరు కలుషితమై రాబోవు భవిష్యత్తు కాలములో ఈ ప్రాంత ప్రజలు తీరు ఇబ్బందులకు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు, సంబంధిత అధికారులు తక్షణమే వీటికి ఎలాంటి పర్మిషన్లు కూడా ఇవ్వకూడదని డిమాండ్ చేశారు, ఇప్పటికే ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులోని అంతర్భాగంలో చేపల చెరువుల నిర్మాణ పనులు డెబ్బై శాతం చేశారని వాటిని తక్షణమే తొలగించాలని జిల్లా కలెక్టర్ కు కోరారు, ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాంత ప్రజల బాగు కోసం ఎంతకైనా పోరాడుతామని గ్రామ రైతులు తెలిపారు, ఈ కార్యక్రమంలో నర్వ ఉండే కోడి యామ్ కి గ్రామాల అఖిలపక్ష నాయకులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు

# చిన్నంబావి మండలంలో ఓటర్ సమగ్ర సవరణ 79. 95 శాతం పూర్తి

**పెద్దమారూర్ గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస్**

**79.95% డిజిటలైజేషన్ పూర్తి.. మిగిలిన ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం**



**చిన్నంబావి, జులై 20 (ప్రజా జ్యోతి )**

మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఓటరు నమోదు, వివరాల సవరణ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని బీఎల్‌వోలు, బీఎల్ఏలకు సూచించారు.మండలంలో ఇప్పటివరకు 79.95 శాతం ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. మిగిలిన ప్రక్రియను రెవెన్యూ సిబ్బంది,బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.వచ్చేనెల ఆగస్టు 3వ తేదీ వరకు ఓటరు నమోదు, పేర్ల చేర్పు, వివరాల సవరణ, చిరునామా మార్పు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఫారాలు నింపడంలో సందేహాలు ఉంటే సంబంధిత బీఎల్‌వోలను సంప్రదిస్తే పూర్తి సహకారం అందుతుందని చెప్పారు.పెద్దమారూర్ గ్రామంలో ఇంకా సుమారు 850 మంది దరఖాస్తులు సమర్పించాల్సి ఉందని తహసీల్దార్ వెల్లడించారు. వెనుకబడిన గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బీఎల్ఏలు, అధికారులు చొరవ తీసుకుని 100 శాతం ఓటరు నమోదు లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.“ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలి. జాప్యం చేయకుండా వెంటనే దరఖాస్తులు సమర్పించాలి” అని తహసీల్దార్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో సర్పంచ్ భర్త లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్, బీఎల్‌వోలు, జీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్.. సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-- మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్**

**-- 14వ వార్డులో సందర్శించిన మాజీ చైర్మన్**



నాగర్ కర్నూల్ జులై 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

అచ్చంపేట పట్టణ కేంద్రంలోడ్రైనేజీ వ్యవస్థ అస్త వేస్తాగా మారిందని తద్వారా మున్సిపల్ కమిషనర్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 14 వ వార్డులు బి ఆర్ ఎస్ శ్రేణులతో కలసి, కాలనీలో కలియ తిరుగుతూ, కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. పట్టణంలోని పలు కాలనీలో డ్రైనేజ్ సమస్యల అధికమవడంతో పాటు కరెంట్ పోల్స్ కూడా అవసరం ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. సమస్యలపై మున్సిపల్ కమిషనర్ డి మురళికి చరవాణి ద్వారా తెలియజేశారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ అంతట శివ రమేష్ రావు పార్టీ శ్రేణులు కాలనీవాసులు తదితరులు ఉన్నారు



# పెద్దపల్లిలో ఇంటింటికి హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ





**మల్దకల్ జులై 20 (ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా స్వచ్ఛమైన గాలితో పాటు ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చని పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం పెద్దపల్లి గ్రామంలోని వార్డుల్లో ఇంటింటికి హోమ్‌స్టెడ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించి పెద్దపల్లి గ్రామాన్ని పచ్చని గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా స్వచ్ఛమైన గాలిని అందించి ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీనరసింహ,వార్డు సభ్యులు పరుశరాముడు,గుడిసె కిష్టన్న,వెంకటేష్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత లక్ష్యాలే ధ్యేయం..

**ఎస్‌జీటీలకు సమగ్ర శిక్షణ ప్రారంభం**



**చిన్నంబావి, జులై 20 (ప్రజా జ్యోతి)**

మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల్లో అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చిన్నంబావి మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్‌జీటీ)కు మూడు రోజుల మండల స్థాయి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. కోర్సు డైరెక్టర్ పీష్వా రాజేందర్ రావు శిక్షణను ప్రారంభించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం నిర్దేశించిన అక్షరాస్యత లక్ష్యాలను ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా అమలు చేయాలని, ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్ల భాషల్లో చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలను సమర్థంగా చేయగల స్థాయికి చేరేలా బోధన చేపట్టాలని సూచించారు. ఇందుకోసం తరగతి గది బోధనను విద్యార్థి కేంద్రంగా తీర్చిదిద్దాలని, అభ్యాస ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.మండల రిసోర్స్ పర్సన్లుగా శివరాముడు, శివశంకర్, రమేష్ బాబు, కరుణాకర్, అనిత, రేణుక వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణతో ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు మెరుగుపడి, విద్యార్థుల అభ్యాస సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు

## బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నరేష్ చారి



**కల్వకుర్తి జులై 20 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షునిగా కల్వకుర్తి పట్టణానికి చెందిన నరేష్ చారిని నియమించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుల ను రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు గుండె గణేష్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ చారి మాట్లాడుతూ గత 16 సంవత్సరాల నుండి కాషాయం జెండా పట్టుకుని పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషి చేయడం ఏబీవీపీ నాయకునిగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా బిజెపి యువ నాయకుడిగా పార్టీలో పనిచేస్తున్నందుకు బిజెపి పార్టీ నాయకత్వం ఈ అవకాశం కల్పించిందన్నారు. పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులకు నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీ పాలన ఫాసిస్ట్ పాలన తలపిస్తోంది.

**జి వెంకట్రామిరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి .**



**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**

మన దేశ ప్రధానమంత్రి మోడీ పాలన పాసిస్టు పాలనను తలపిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి విమర్శించారు .సోమవారం రోజు ఆ పార్టీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ పోటి పరీక్షలలో ముఖ్యంగా నీట్ లో 73 సార్లు లీకేజీ జరిగినా మన దేశ ప్రధానమంత్రి పట్టించుకోకపోవడం దారుణం అన్నారు .పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీ వల్ల బావి భారత విద్యార్థుల జీవితాలు చిద్రమవుతున్న ,దేశమంతా ఆందోళన చేస్తున్న పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఈ ప్రశ్న పత్రం లీకేజ్ లకు మన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని,లేని పక్షంలో బర్తరఫ్ చేయాలన్నారు. విద్యార్థులు మేధావులు జనతా కాక్రోచ్ పార్టీ నేతలు ఉద్యమిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా, నియంతత్వంగా ఉద్యమాన్ని అణిచే పద్ధతిలో పాలనకు తెరతీసిందని విమర్శించారు. పర్యావరణవేత్త సోనం వాంగ్చుక్ 21 రోజులపాటు జంతర్ మంథర్ లో ఆమరణ నిరాహార దీక్షకు దిగితే కనీసం చర్చలకు కూడా రాకుండా దీక్షను భగ్నం చేసి బలవంతంగా సోనం వాంగ్ చుక్ గారిని హాస్పిటల్కు తరలించడం ఏమిటని దుయ్యబట్టారు. శాంతియుతంగా పార్లమెంటుకు ర్యాలీగా బయలుదేరిన విద్యార్థులను కాక్రోచ్ జనతా పార్టీ నేతలను బలవంతంగా అణచివేయడం ,లాటి ఛార్జ్ చేసి విద్యార్థులను గాయపరచడం వారి తలలు పగలగొట్టడం దారణమన్నారు.మోడీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. తమ ప్రతాపమును రామాలయం దొంగలపై చూపెట్టాలే తప్ప న్యాయం కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులపై కాదన్న సంగతి ప్రభుత్వం గ్రహించడం మంచిదని హితవు పలికారు .ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండామీధి బలరాం సిపిఎం జిల్లా నాయకులు జోషి బొమ్మ న్ పాడు బలరాం తదితరులు పాల్గొన్నారు

## ఎఫ్ఎల్ఎన్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచిన నారాయణపేట జిల్లా విద్యాశాఖకు రాష్ట్ర స్థాయి లో నారాయణపేట జిల్లా మూడోస్థానము గుర్తింపు

**జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్**




**నారాయణపేట, ప్రతినిధి జూలై 20( ప్రజా జ్యోతి)**

పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్‌సీఈఆర??టీ ఫౌండేషనల్ లెర్నింగ్ సర్వే (ఖీూ) -- 2025-26లో 2వ తరగతి విద్యార్థుల ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఖీూచీ) అభ్యసన ఫలితాలలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానం సాధించి విశిష్ట విజయాన్ని నమోదు చేసింది.ఈ అత్యుత్తమ విజయాన్ని గుర్తిస్తూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీ నవీన్ నికోలస్, ఐఏఎస్, నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారిని డా. ఎం. గోవింద రాజును ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ, జిల్లాలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ బలోపేతానికి జిల్లా యంత్రాంగం చేపట్టిన ప్రణాళికాబద్ధమైన చర్యలు, నిరంతర పర్యవేక్షణ, నాణ్యమైన ఉపాధ్యాయ శిక్షణ, తరగతి గది స్థాయిలో సమర్థవంతమైన అమలు, విద్యార్థుల అభ్యసన పురోగతిపై నిరంతర దృష్టి సారించడం వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి డా. ఎం. గోవింద రాజు మాట్లాడుతూ, ఈ రాష్ట్ర స్థాయి గుర్తింపు ఒక్కరి కృషి ఫలితం కాదని, జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ (జనవీ), క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (జ౯ా), మండల విద్యాధికారి (వీజుూ), అకాడెమిక్ మానిటరింగ్ అధికారి (ూమీూ), రిసోర్స్ పర్సన్లు (౯ా/వీ౯ా/ఇ౯ా), మండల మరియు జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు, అలాగే విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి అంకితభావంతో పనిచేసిన ప్రతి క్షేత్రస్థాయి సిబ్బంది సమిష్టి కృషికి ఇది లభించిన గౌరవమని పేర్కొన్నారు.అలాగే జిల్లా కలెక్టర్, జిల్లా పరిపాలన, పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు అందించిన మార్గదర్శకత్వం, నిరంతర సహకారం, సమన్వయం ఈ విజయానికి బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు.ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ లక్ష్యాల సాధనలో జిల్లాలో అమలు చేసిన వివిధ విద్యా కార్యక్రమాలు, ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధి, పాఠ్యపుస్తకాలు--వర్క్‌బుక్స్ సమర్ధ వినియోగం, రోజువారీ రిమీడియేషన్, నిరంతర మానిటరింగ్, అభ్యసన మూల్యాంకనాల ఆధారంగా చేపట్టిన కార్యాచరణలు విద్యార్థుల అభ్యసన ఫలితాలను గణనీయంగా మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించాయి.నారాయణపేట జిల్లా సాధించిన ఈ రాష్ట్రస్థాయి గుర్తింపు జిల్లాలోని మొత్తం విద్యాశాఖకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ప్రతి విద్యార్థి పటిష్టమైన పునాది విద్యా నైపుణ్యాలను సాధించేలా మరింత నిబద్ధతతో కృషి చేసి రాష్ట్రంలో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా విద్యాధికారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ విద్యాసాగర్ సీఎం ఓ రాజేంద్రకుమార్ సెక్టోరియల్ అధికారి నాగార్జున్ రెడ్డి మరియు సిఆర్పి శివకుమార్ పాల్గొన్నారు

## కొప్పునూరు ఎస్సీ హాస్టల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యం తగదు : సీపీఎం**

**చిన్నంబావి, జూలై 20 (ప్రజా జ్యోతి)**

మండలంలోని కొప్పునూరు ఎస్సీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హాస్టల్‌ను సందర్శించిన సీపీఎం మండల నాయకులు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఎం. ఆది, బి. కుమార్ మాట్లాడుతూ.. హాస్టల్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు, నోట్‌బుక్స్ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రతి నెల నిర్వహించాల్సిన వైద్య పరీక్షలను ఇప్పటి వరకు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు.విద్యార్థులకు ఆట సామగ్రి అందించడంతో పాటు ట్యూటర్‌ను నియమించాలని, హాస్టల్‌లో ఇన్వర్టర్, స్వీపర్, నైట్‌వాచ్‌మెన్‌లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మూత్రశాలలు, మరుగుదొడ్ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. గత ఏడాది నవంబర్ నుంచి విద్యార్థులకు చెల్లించాల్సిన కాస్మెటిక్ చార్జీలు ఇప్పటికీ ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్టల్‌లో నెలకొన్న అన్ని సమస్యలను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.హాస్టల్ సందర్శనలో సీపీఎం నాయకులు బాలస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన



**మల్దకల్ జూలై 20 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో సోమవారం భూముల రీ-సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ ఝాన్సీరాణి హాజరై రైతులకు రీ-సర్వే ప్రక్రియపై వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో మల్దకల్ మండలంలోని ఏడు గ్రామాలను ఎంపిక చేసి ముందస్తుగా రీ-సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉలిగేపల్లి గ్రామంలో కూడా త్వరలో రీ-సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.రీ-సర్వే ప్రధాన ఉద్దేశ్యం గ్రామ కంఠం,గ్రామ శివారు,రహదారులు,పట్టా భూములు,ప్రభుత్వ భూములు తదితర భూములను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించడం అని ఆమె వివరించారు.ఈ నెల 21వ,తేదీ వరకు ఆయా గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్,గ్రామ సర్పంచ్, జీపీఓ,పంచాయతీ కార్యదర్శి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్పంచ్ సంఘం కమిటీ ఎన్నికలు.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజు సర్పంచ్ సంగం కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నారు ఎన్నికల అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు మండలం సర్పంచులు మిత్రులు ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు

## కేంద్ర పంట బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలి

**రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలి**

**బీజేపీ కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్**



**గండీడ్, జూలై 20 (ప్రజాజ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (ూవీఖీద్) పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి రైతులకు పంట బీమా సౌకర్యం కల్పించాలని బీజేపీ కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆలస్యంగా కురిసిన వర్షాలు, ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు పంట నష్టం సంభవిస్తే తగిన పరిహారం అందేలా కేంద్ర పంట బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రైతులు స్వల్ప ప్రీమియం మాత్రమే చెల్లిస్తారని, మిగిలిన ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, కరువు, గాలివానలు, ఇతర ప్రకృతి విపత్తుల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ఈ పథకం ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర పంట బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి, నష్టపోయిన ప్రతి రైతుకు రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ



**గండీడ్, జూలై 20 (ప్రజాజ్యోతి):**

గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 60 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన వార్డ్ సభ్యుడు శ్రీ ఈగ రాజు తన తండ్రి శ్రీ ఈగ అంజిలయ్య జ్ఞాపకార్థంగా భోజన ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయన దాతృత్వాన్ని అభినందిస్తూ, విద్యార్థుల పట్ల చూపుతున్న సేవాభావం ఆదర్శనీయమని కొనియాడారు.

# ఢిల్లీ లో నిరసనకారులపై లాఠీ చార్జిని ఖండించండి..

### కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**

సొనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష విరమింప చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలనే పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో లికె కాశీనాథ్ సీపీఐ(ఎం ఎల్ ) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి, ఏఐపికేఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్,టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదురింటి నరసింహులు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు సాయి కుమార్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షురాలు వెంకటేష్, లు ప్రసంగిస్తూసొనమ్ వాంగ్ చుక్ భరతదేశం లోని లడఖ్‌కు చెందిన ఇంజనీర్, విద్యా సంస్కర్త, ఆవిష్కర్త, పర్యావరణ ఉద్యమకారుడు అన్నారు.1988లో ాజుజమీూా (ౌబంవత్ం' జుంబఝ్ఱశీఖ్రీ ఖఅఅ జబశ్రీబత్ఖ్రీ వీశీజవఎవత్ శీట ాఖ్ఖ్నెష్ట్ర) సంస్థను స్థాపించి, లడఖ్‌లో విద్యా విధానంలో సంస్కరణలకు కృషి చేశారు.లడఖ్‌లో నీటి కొరతను తగ్గించేందుకు ×ఎవ ౌబజ్ఖ్ అనే కృత్రిమ హిమానీనద సాంకేతికతను అభివృద్ధి చేశారన్నారు పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి, స్థానిక అవసరాలకు అనుగుణమైన సాంకేతిక పరిష్కారాల కోసం ఆయన ప్రసిద్ధి చెందారు.2018లో ఆయనకు రామన్ మాగ్సెసే అవార్డు లభించిందన్నారు.ఇటీవలి కాలంలో నీట్ పేపర్ లీక్ కారణంగా సుప్రీంకోర్టు జస్టిస్ వ్యాఖ్యలతో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్మంతర్ దగ్గర జరుగుతున్న నిరసనలో భాగంగా సొనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 20 రోజులు గడుస్తున్నప్పటికిని కేంద్ర ప్రభుత్వం చర్చలు చేపట్టలేదు. దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరించింది. పైగా సోనం వాంగ్చుక్కు పై దేశద్రోహి అని ముద్ర వేస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నిందితులకు వత్తాసు పలుకుతుందని విమర్శించారు. నీటి పేపర్ లీకేజీ చేసిన దొంగలను కఠినంగా శిక్షించాలని కోరారు. పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చలో పార్లమెంట్ కార్యక్రమానికి కాక్రోచ్ పార్టీ పిలుపునిచ్చింది. శాంతియుతంగా నిరసన కార్యక్రమం లో పాల్గొంటున్న నిరసనకారులపై ప్రభుత్వం లాటి చార్జ్ చేసింది. లాఠీచార్జి అమానుషం, బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. నిరసనకారులపై లాఠీ చార్జిని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఉన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. సోనం వాంగ్చుక్ తో చర్చలు జరిపి అమర నిరాహార దీక్షను విరమింప చేయాలి. లేనిపక్షంలో ఆందోళన దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తామన్నారు

ఈ కార్యక్రమంలో యం ల్ పార్టీ టౌన్ నాయకులు సలీం, చాకలి లాలూ ప్రసాద్, పృథ్వీరాజ్ , పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి మహేష్, పి డి ఎస్ యు నాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకుండా ఉపాధ్యాయులు ఆదర్శం

### ప్లేటు గ్లాసు మాదే
### జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో



**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**

ప్లాస్టిక్ వస్తువులను వాడొద్దని చెప్పడమే కాదు స్వయంగా ఆదరించి ఆదర్శంగా నిలుస్తున్నారు నారాయణపేట జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు బోధన్ నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రస్తుతం జిల్లా స్థాయిలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు జిల్లా పరిధిలో యుపిఎస్ మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ శిక్షణ విడుదలవారీగా పాల్గొంటున్నారు వీరికి మధ్యాహ్న భోజనం టి బిస్కెట్లు అందజేయడానికి ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాస్ బదులుగా స్టీల్ ప్లేట్లను స్టీల్ గ్లాసుల్లో వినియోగిస్తున్నారు ఈ శిక్షణలో జీవశాస్త్ర తెలుగు సాంఘిక శాస్త్ర బోధించు ఉపాధ్యాయులు విద్యార్థులకు పర్యావరణ పరిక్షణపై బోధిస్తుంటారు ఈ అంశాలు ఆచరణలో లేకుండా పోతున్నాయని గుర్తించి వారు ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా స్టీల్ ప్లేట్లు ఉపయోగించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారుమూడు రోజుల integrated teacher training లో భాగంగా ఉపాధ్యాయులందరూ స్టీల్ గ్లాసు ప్లేట్లతో మధ్యాహ్న భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్లాస్టిక్ రహితంగా భూమిని మార్చే కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముందు వరుసలో నిలవడం అభినందనీయమని జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ గారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర డిఆర్పిలు నాగేష్ శ్రీనివాసులు అయ్యప్ప రెడ్డి శంకర్‌జీవశాస్త్ర డిఆర్పిలు సంతోష్ కుమార్ శ్రావణి జహంగీర్

తెలుగు బోధించే డిఆర్పిలు వీరేంద్ర కుమార్ శ్రీనివాస్ భాస్కర్ మరియు శిక్షణలో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది నరసింహ లక్ష్మణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యుమరేషన్ హెల్ప్ సెంటర్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న 7వ, 11వ, 18వ మరియు 19వ వార్డులలో ఏర్పాటు చేసిన ఎన్యుమరేషన్ హెల్ప్ సెంటర్లను మాజీ ఎమ్మెల్యే శ్రీ యస్. రాజేందర్ రెడ్డి గారు పరిశీలించారు. హెల్ప్ సెంటర్లలో ప్రజలకు అందుతున్న సేవలు, దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఉచితంగా సేవలు నిర్వహిస్తున్న వారికి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ప్రక్రియలో హెల్ప్ సెంటర్లకు వచ్చే ప్రతి ఒక్కరికీ త్వరితగతిన సేవలు అందేలా ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి





**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను కి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.రాజేశ్వరి ఫణి రాజ్, డిప్యూటీ కలెక్టర్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా పూరి జగన్నాథ్ రథ యాత్ర

### వందలాదిగా తరలిన భక్తులు
### ఆకట్టుకున్న కోలాట...భజనలు...



**నారాయణపేట ప్రతినిధి జూలై 20 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం పూరి జగన్నాథ్ రథ యాత్ర వైభవంగా జరిగింది. సరఫ్ బజార్ బసవేశ్వర ఆలయం నుంచి జిల్లా కేంద్రం గుండా యాత్రను భక్తులు తాడుతో లాగుతూ....భక్తి పాటలతో... కోలాట ప్రదర్శనలతో శోభాయమానంగా యాత్ర నిర్వహించారు. అడుగడుగున బోలో శ్రీ కృష్ణ భగవాన్ కి....హరే రామ హరే రామ రామ రామ హరే హరే అంటూ...భక్తి తో జగన్నాథ్ యాత్ర నిర్వహించారు. మెయిన్ రోడ్...పాత బస్టాండ్...సత్య నారాయణ చౌరస్తా నుంచి ఎస్ ఆర్ గార్డెన్ వరకు యాత్ర కన్నుల పండువగా జరిగింది. అనంతరం సుభద్ర...బలరాం.... జగన్నాథ్ మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి 56 రకాల ప్రత్యేక వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.



